రైతులను మోసం చేసి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం.. మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ధర్మసాగర్, జనవరి 25 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నదని, ఆ పార్టీకి, ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెప్పాలని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతులకు అండగా శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజయ్య హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ద్రోహం చేసిందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోవడం కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శనమన్నారు. రైతు భోరసా పథకం కింద రూ.15వేలు అందించాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను ప్రభుత్వం పక్కదోవ పట్టిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరికి ప్రజలు తగిన జవాబు చెబుతారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కోసమే పథకాల మోసానికి తెరలేపిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్ర సోమిరెడ్డి, ప్రభుదాస్, లాల్, దేవేందర్‌రావు, రమేశ్, లక్క శ్రీనివాస్, నర్సింగారావు, కమలేశ్, జోజి, సుదర్శన్, బాలరాజు, విజయ్, రమేశ్, మైస ఉపేందర్, శేఖర్, వెంకటస్వామి, జూబేద, లక్ష్మి పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన తమిళ నాడు బృందం

ఆత్మకూరు/శాయంపేట, జనవరి25 : జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, దవాఖానల్లో వసతులను పరిశీలించేందుకు తమిళనాడుకు చెందిన భారత ప్రభుత్వ పాపులేషన్ రీసెర్స్ సెంటర్ బృందం సభ్యులు డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ శ్రవణ్‌కుమార్ శనివారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యసేవల గురించి వైద్యాధికారులు సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో అప్పయ్య జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాల గురించి వారికి వివరించారు. వైద్యాధికారులు స్పందన, హిమబిందు పాల్గొన్నారు. అలాగే, శాయంపేట మండలంలోని కొప్పులలోమానిటరింగ్ బృందం సభ్యులు సర్వే చేశారు. సబ్‌సెంటర్‌లో అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కొప్పుల డాక్టర్ శశికుమార్, హెచ్‌ఈవో వెంకటేశ్వరవర్మ, ఎల్‌డీ కంప్యూటర్ తాహర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

దవాఖానను సందర్శించిన ఆస్ట్రేలియా విద్యార్థులు

కమలాపూర్, జనవరి 25 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆస్ట్రేలియన్ కేథలిక్ యూనివర్సిటీ నర్సింగ్ విద్యార్థులు శనివారం సందర్శించారు. దవాఖానలోని సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల విధుల గురించి అడిగారు. డాక్టర్లు నాగరాజు, అరుణ్, రోహిత్, మాధవి, లోడి సాసైటీ వీరబాబు, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి రమేశ్‌బాబు తదితరులు

హనుమకొండ చౌరస్తా, జనవరి 25 : విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారి సీహెచ్ రమేశ్‌బాబు సూచించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, నిట్ ఎన్ఎస్ఎస్, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్లబ్ సంయుక్తంగా 'డ్రగ్ దుర్వినియోగం– డీ అడిక్షన్ పాలసీలు' అంశంపై నిట్‌లో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రమేశ్‌బాబుతో పాటు నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం రమేశ్‌బాబు, అదనపు కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డీ శ్రీనివాసాచార్య, నార్కోటిక్స్ విభాగం డీఎస్పీ సైదులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ కాలేజీల విద్యార్థులు పాల్గొనగా వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి క్షమ దేశ్ పాండే, బృందం సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

పట్టా పాస్‌బుక్ పోయినది

★మడికొండ మల్లయ్య, తండ్రి: కనకయ్య, R/o గ్రా॥ పైడిపల్లి, మం॥ పరకాల, జి॥ హనుమకొండ జిల్లా గారి పట్టా పాస్ బుక్ నెం. T22100060446 గలది ఇంటి వద్దనుండి పరకాల బస్టాండ్‌కు వెళుతున్న క్రమంలో పోయినది. దొరికినవారు సంప్ర: 7075567410
NTW-000

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

VEHICLES FOR SALE

HONDA ACTIVA 125CC/NEW/2022 TS24TR7591, HONDA UNICORN 160CC/NEW/2023 TS24H8267, BAJAJ PULSAR NS 200/NEW/2021 TS24F4142, BAJAJ PULSAR 150CC/NEW/2022 TS26G7649, TVS XL 100/NEW/2024 TG24TR0256
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOTS FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కాంగ్రెస్ పాలనలో గోస పడుతున్న ప్రజలు

- నియోజకవర్గంలో అభివృద్ధిని ఆపుతున్న స్థానిక ఎమ్మెల్యే
- సంక్షేమ పథకాలు అందే వరకూ పోరాడుతా
- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

పరకాల, జనవరి 25 : మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏడాది కాలంలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, గ్రామ సభల్లో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై అడుగడుగున ఎదురు తిరిగారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై శనివారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రజల సమగ్ర సమాచారాన్ని గతంలోనే సేకరించిందన్నారు. కానీ ప్రస్తుతం జరిగిన గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తులు ఇవ్వాలంటూ మంత్రులు, అధికారులు చెప్పారని, అలాంటప్పుడు ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తులు ఏమయ్యాయంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం తీరుతో ప్రజలే కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలూ గోస పడుతున్నారన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలన పాలదర్శకంగా సాగిందని, ఎన్నడూ కూడా గ్రామ సభల్లో ఇలాంటి గందరగోళ పరిస్థితులు నెలకొనలేదన్నారు. రాష్ట్రంలో అధికార ప్రజాప్రతినిధులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా.. ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. గ్రామ సభల్లో ప్రజలు నిలదీస్తారనే భయంతోనే మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరుకాలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించకుండా కాలయాపన చేస్తుండడంతో సాగు నీరులేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 26న లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని హడావుడి చేసిన ప్రభుత్వం, చివరికి ఏప్రిల్ నాటికి ఎంపికను పూర్తి చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ హయాంలో 3 వేల ఇండ్లను పార్టీలకతీతంగా పారదర్శకంగా మంజూరు చేసి, కలెక్టర్లు ప్రొసిడింగ్ ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని రద్దు చేసిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేదన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధిని మరిచిన స్థానిక ఎమ్మెల్యే రెండు సార్లు విదేశీ విహార యాత్రకు వెళ్లాడని దుయ్యబట్టారు. వంద పడుకల దవాఖాన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణాలు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రూ.75కోట్ల విలువ చేసే చెక్ డ్యాంల పనులకు టెండ్లరు చేస్తే వాటిని ఎమ్మెల్యే రద్దుచేసి కమీషన్ల కోసం ఆరాటపడుతున్నాడని ఆరోపించారు. మాజీ సర్పంచ్‌లకు బిల్లుల చెల్లింపులు లేకుండా స్థానిక ఎన్నికలకు ఎలా పోతారని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో ప్రజలకు అండగా బీఆర్ఎస్ నిలుస్తుందన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

శాయంపేట : మండలంలోని ప్రగతిసింగారం గ్రామానికి చెందిన పింగిళి రాజిరెడ్డి శనివారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. రాజిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. చల్లా వెంట మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మారణకాండపై విచారణ జరిపించాలి

మావోయిస్ట్ పార్టీ సౌత్ సబ్ జోనల్ ప్రతినిధి పోమతేర్ సమత

సుబేదారి, జనవరి 25 : కగార్ ఆపరేషన్ పేరుతో ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో ఈ నెల 16, 17 తేదీల్లో 8 వేల పోలీసు బలగాలు సృష్టించిన మారణకాండపై ఆదివాసీ సంఘాలు, జర్నలిస్టులు, మేధావులు, ప్రతిపక్ష పార్టీలు విచారణ జరిపించి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని మావోయిస్ట్ పార్టీ సౌత్ సబ్ జోనల్ ప్రతినిధి పోమతేర్ సమత ఒక ప్రకనటలో పిలుపునిచ్చారు. బీజాపూర్ జిల్లా సింగవరం, తండెపల్లి, మల్లంపెంట, పూజారి కంకేర్, తేమల్బట్టి గ్రామాల్లో జరిపిన దాడి పిరికిపంద చర్య అని ఖండించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బ్రాహ్మణ హిందుత్వ ఫాసిజంతో దేశంలోని ప్రజా సంఘాలను అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. ఇందులో భాగంగా మావోయిస్టులపై కగార్ పోరు చేస్తోందని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా నీరు, అడవి, అస్తిత్వం, గుర్తింపు, హక్కుల కోసం మావోయిస్టు పార్టీ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు. సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి పోలీసు అధికారులు నకిలీ స్టేట్‌మెంట్లు ఇచ్చారని తెలిపారు. తమ దామోదర్, ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారని సమత పేర్కొన్నారు.

ఏసీపీ జితేందర్‌రెడ్డికి ఉత్తమ ఎలక్టోరల్ అవార్డు

సుబేదారి, జనవరి 25: వరంగల్ పోలీసు కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగం ఏసీపీ ఎం జితేందర్‌రెడ్డికి కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్టోరల్ అవార్డు లభించింది. ఈ మేరకు శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ చేతుల మీదుగా జితేందర్‌రెడ్డి అవార్డు అందుకున్నారు. సార్వత్రిక ఎన్నికల విధి నిర్వహణలో కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్ పోలీసు కమిషనరేట్ నుంచి జితేందర్‌రెడ్డిని ఉత్తమ ఎలక్టోరల్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డిని సీపీ అంబర్ కిశోర్‌ఝా అభినందించారు.

కాజీపేటలో ఒకరి మృతదేహం

కాజీపేట, జనవరి 25 : కాజీపేటలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం.. స్టేషన్ రోడ్డులోని రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ ఎదుట ముస్లిం వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానిక వ్యాపారి ఎండీ యాకూబ్ ఫిర్యాదు చేయగా పోలీసులు వెళ్లి పరిశీలించారు. 65 ఏళ్ల వయస్సు, 5'5 ఎత్తు, చామన ఛాయ, తెలుపు రంగు పెద్ద గడ్డం, తలకు టోపీ కలిగిన ఉన్నాడని తెలిపారు. పుల్ హ్యాండ్స్ షర్టు, నీలి రంగు పసుపు గీతల లుంగీ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. కేసునమోదు చేసి, మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు కాజీపేట పోలీసులను సంప్రదించాలని సూచించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి తీవ్రగాయాలు

కమలాపూర్, జనవరి 25 : మండలంలోని వంగపల్లి క్రాస్‌రోడ్డు సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిన ఘటనలో ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్ల ప్రవీణ్‌కు తీవ్రగాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. అలాగే, కానిపర్తి–కమలాపూర్ గ్రామాల మధ్య ఆటో, బైక్ ఢీకొనగా ఈ ప్రమాదంలో కానిపర్తికి చెందిన ఆటో డ్రైవర్ మాచర్ల రాజు, మాదన్నపేట గ్రామానికి చెందిన మేకల శశికుమార్, గూనిపర్తికి చెందిన గొల్కొండ రాజయ్యకు తీవ్ర గాయాలైనట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులను కమలాపూర్, నడికుడ, ఎల్కతుర్తి 108 వాహనాల్లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు వెల్లడించారు.కాగా, ఇందులో రాజయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో మహిళ కు..

ఐనవోలు, జనవరి 25 : ఓ మహిళ రైతు కరెంటు షాక్‌కు గురైన ఘటన కొండపర్తిలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంపడర్తి గ్రామానికి చెందిన వరంగంటి లక్ష్మి శనివారం రోజు వారిలాగే వ్యవసాయ బావి వద్ద మోటర్ వేయడం కోసం వెళ్లింది. అయితే, స్టాటర్ డబ్బాకు ఉన్న తాళం మట్టుకొగానే షాక్‌కు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడే చికిత్సపొందుతున్నది. కాగా, గుర్తు తెలియని వ్యక్తులు స్టాటర్ డబ్బా తాళానికి విద్యుత్ తీగను కావాలనే పెట్టడంతో కరెంటు షాక్‌కు గురైనట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎస్సై పస్తం శ్రీనివాస్ వివరణ కోరగా 100 డయల్‌కు సమాచారం రావడంతో వెళ్లి, వివరాలు సేకరించినట్లు తెలిపారు. బాధితుల నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు.

ప్రజాస్వామ్య విజయంలో ఓటర్లే కీలకం

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

హనుమకొండ/పరకాల/ఆత్మకూరు/ఎల్కతుర్తి/శాయంపేట/దామెర, జనవరి 25 : ప్రజాస్వామ్య విజయంలో ఓటర్ల భాగస్వామ్యం కీలకమని హనుమకొండ అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేసి, ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే, నూతన ఓటర్లు, సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన, తదితర కార్యక్రమాలను నిర్వహించిన వివిధ శాఖల అధికారులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో డీఆర్‌వో వైవీ గణేశ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు డాక్టర్ నారాయణ, రమేశ్ రాథోడ్, డీటీవో శ్రీనివాస్ కుమార్ పాల్గొన్నారు. పరకాలలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్, పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత (సెక్సెస్) పాఠశాలలో నిర్వహించి కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి జిల్లా పరిషత్ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువ ఓటర్లకు ఐడీ కార్డులను తహసీల్దార్ జగన్ మోహన్‌రెడ్డి అందజేశారు. ఎల్కతుర్తిలో తహసీల్దార్ జగత్‌సింగ్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఏవో రాజ్‌కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ నెహ్రూ, ఆర్ఐ సదానందం పాల్గొన్నారు. శాయంపేటలోని ఎంజేపీ, సోషల్ వెల్ఫేర్ విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంఈవో భిక్షపతి, తహసీల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు. దామెర మండలంలోని దామెర, వెంకటాపురం, కోగిల్వాయి, ల్యాదెళ్ల, ఓగులాపురం తదితర గ్రామాల్లో ఓటరు నమోదును తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి పరిశీలించారు. ఆర్ఐ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే వేడుకలకు సర్వం సిద్ధం

- ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్
- జెండాను ఆవిష్కరించనున్న కలెక్టర్ ప్రావీణ్య

పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

హనుమకొండ, జనవరి 25 : రిపబ్లిక్ డే వేడుకలకు హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ ముస్తాబైంది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ముఖ్యఅతిథిగా హనుమకొండ కలెక్టర్ పీ ప్రావీణ్య ఉదయం 9 గంటలకు పరేడ్‌గ్రౌండ్‌కు చేరుకొని, జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు పురస్కారాలు అందజేయనున్నారు. అలాగే, వేడుకలకు వీఐపీలు, విద్యార్థులు, ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి.

కాంగ్రెస్ ఆఫీస్‌లో షార్ట్ సర్క్యూట్

సీలింగ్ లైట్ వేలాడుతున్నా పట్టించుకోకుండా సమావేశం

హనుమకొండ చౌరస్తా, జనవరి 25 : హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ జరిగింది. రెండు రోజుల క్రితం స్వల్ప ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో సీలింగ్ లైట్ కాలిపోయింది. మరమ్మతు చేయించాల్సిన హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పట్టించుకోకుండా వేలాడుతున్న సీలింగ్ లైట్ కిందనే శనివారం ప్రెస్‌మీట్ పెట్టారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తలపైనే వేలాడుతున్న సీలింగ్ లైట్‌ను చూసి అక్కడున్న వారంతా నోరెళ్లబెట్టారు. కార్యాలయంలో కుర్చీలన్నీ దుమ్ముధూళీతో నిండిపోగా, షార్ట్‌సర్క్యూట్‌తో లైట్ వేలాడుతున్నా మరమ్మతు చేయించడం లేదని అక్కడికి వచ్చిన వారు గుసగుసలాడుకోవడం విశేషం.

ప్రధాన రహదారిపై ఆందోళన చేస్తున్న మహిళలు

మడికొండ డంపింగ్ యార్డు తొలగించాలని మహిళ ల నిరసన

మడికొండ, జనవరి 25 : మడికొండ శివారులోని డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న పొగతో ఊపిరి ఆడడం లేదంటూ మడికొండ, ధర్మసాగర్ రహదారిపై మహిళలు ఒక్కసారిగా నిరసనకు దిగారు. అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకూ నిరసన విరమించామని భీష్మించుకుని కూర్చున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చి, నిరసనను విరమింపజేశారు. కాగా, మడికొండలోని డంపింగ్ యార్డు నిర్మూలనకు అడ్‌హక్ కమిటీ సమావేశాన్ని పెద్దమ్మ గుడి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన విధి విధానాలు, నిర్ణయాలను ప్రకటించారు. సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు.

గెలుపోటములు సహజం

కాజీపేట, జనవరి 25 : క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, పోటీలో ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహ పడకుండా గెలుపు కోసం నిరంతంర సాధన చేయాలని సికింద్రాబాద్ రైల్వే ఏడీఆర్ఎం ఎం గోపాల్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాజీపేట రైల్వే స్టేడియంలో జనరల్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌ను ముఖ్యఅతిథిగా గోపాల్ ప్రారంభించారు. బెల్లంపల్లి లోకో స్టార్ జట్టు, కాజీపేట రైల్వే ఆర్పీఎఫ్ జట్టు తలపడగా బెల్లంపల్లి జట్టు గెలుపొందింది. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు.

నేడు ప్రభుత్వ పథకాలను ప్రారంభించనున్న మంత్రి

హనుమకొండ, జనవరి 25: జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పర్యటించి ప్రభుత్వ పథకాలను ప్రారంభించనున్నారు. ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు హసన్‌పర్తి మండలం పెంబర్తిలో, మధ్యాహ్నం 1.15 గంటలకు ధర్మసాగర్ మండలం క్యాతంపల్లికి చేరుకొని పథకాలను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి జనగాం జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్తారు. పర్యటన సందర్భంగా అధికారులు ఏర్పాట్లు చేశారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

అదనపు కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డి

హనుమకొండ, జనవరి 25 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులతో పాటు అన్ని గ్రామాల్లో లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో ఆదివారం గ్రామ సభను నిర్వహించి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. హసన్‌పర్తి మండలం పెంబర్తి, ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల